## నాగార్జున సాగర్‌లో 74.04 శాతం పోలింగ్


అనుముల మండలం ఇబ్రహింపేటలో ఓటు వేసి సిరా చుక్క చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అధికారులు ఉద యం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 34 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,400 మంది పోలింగ్‌సిబ్బంది పాల్గొన్నారు. పోలింగ్ సరళిని ఎ మ్మె ల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గ్రామాల వారీగా తిరుగుతూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,36,484 మంది ఓటర్లు ఉండగా 1,72,945 మంది వినియోగించుకున్నారు.

### మూడు చోట్ల మొరాయించిన ఈవీఎంలు

నిడమనూరు మండలం బంకాపురంలో 87 బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో అరగంట ఆలస్యంగా ప్రారంభమైనది. అనుముల మండలం హాలియా 161 పోలింగ్‌బూత్‌లో ఈవీఎంలు అరగంటపాటు మొరాయించడంతో కొత్త ఈవీఎం ఏర్పాటు చేసి పోలింగ్ ప్రారంభించారు. పెద్దవూర మండలం రామన్నగూడెం గ్రామంలో 81వ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో 20నిమిషాలు పోలింగ్ అలస్యంగా ప్రారంభమైనది.

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.

### మిర్యాలగూడలో 73.29 శాతం పోలింగ్

మిర్యాలగూడ : నియోజకవర్గంలో సాయంత్రం 6 గంటల వరకు 73.29శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం 6గంటల తరువాత కూడా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,36,343 మంది ఓటర్లు ఉండగా 1,66,045 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని జేత్యాతండాలో సిబ్బంది అవగాహన లోపం తో ఈవీఎం ప్రారంభం కాకపోవడంతో అరగంట సేపు పోలింగ్ నిలిచింది. సమాచారం అందుకున్న సెక్టోరియల్ అధికారి వచ్చి పోలింగ్‌ను ప్రారంభించారు.

### దేవరకొండలో 70.25 శాతం పోలింగ్

చందంపేట(దేవరకొండ): పార్లమెంట్ ఎన్నికలు దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. చందంపేట మండలంలోని రేకులగడ్డలో ఈవీఎం మిషన్ రెండు గంటల పాటు మొరాయించడంతో కొత్త ఈవీఎం మిషన్‌ను వినియోగించారు.. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి పుంజుకుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 2,62,480 మంది ఓటర్లు ఉండగా 1,79,315 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 70.25 శాతం పోలింగ్ మోదైనట్లు అధికారులు తెలిపారు. చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలో యువకులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముదుదండ్ల గ్రామంలో ఓటర్ల ఓటు వేసేందుకు బారులు తీరారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న నాయకులు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ కమలాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకోగా, తండ్రి చనిపోయిన బాధలో ఉన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తన కుటుంబ సభ్యులతో శేరిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.


తిరుమలగిరి(సాగర్) : బోయగూడెంలో ఓటు వేసిన ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి


నల్లగొండ పట్టణంలోని చెన్న కేశవ పాఠశాలలో ఓటేసిన కలెక్టర్ దాసరి హరి చందన


నార్కట్‌పల్లి : నక్కలపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి దంపతులు


నకిరేకల్ : వాసవీ కళాశాలలో ఓటు సిరా చుక్క చూపిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు

# మునుగోడులో అత్యధిక శాతం ఓటింగ్

**83.70 శాతం నమోదు**

- పలు నియోజకవర్గాల్లో ఓటేసిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- కొన్ని ప్రాంతాల్లో మొరాయించిన ఈవీఎం
- కొన్ని చోట్ల సాయంత్రం 6 గంటల తర్వాత బారులు తీరిన ఓటర్లు

నల్లగొండ, మే 13 : జిల్లా ఎన్నికల యంత్రాంగం సోమవారం నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నల్లగొండ నియోజక వర్గంలో 2,49,410 మంది ఓటర్లు ఉండగా 288 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆయా కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు, వెబ్ క్యాస్టింగ్, సీసీటీవీ అబ్జర్వర్లు, పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మొత్తం 1,875 మంది పాల్గొన్నారు. అయితే పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగ్గా ఉదయం సమయంలో చల్లటి వాతావరణం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా నమోదు కాలేదు. ఆ తర్వాత క్రమంగా ఓటింగ్ శాతం పెరిగినప్పటికి ఎండ తీవ్రత వల్ల మళ్లీ తగ్గుముఖం పట్టి సాయంత్రం పోలింగ్ బూతుల్లోకి రావడంతో ఏడున్నర వరకు సైతం పోలింగ్ నిర్వహించాల్సి వచ్చింది. జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన, ఎస్పీ చందనా దీప్తి చెన్నకేశవ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ సరళిని పరిశీలించారు. అలాగే శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డిలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మునుగోడులో ..

చండూరు :మునుగోడు నియోజకవర్గంలో 83.70 శాతం పోలింగ్ నమోదైంది. నియోజవర్గంలో 2,57,557 మంది ఓటర్లు ఉండగా 2,15,579 మంది వినియోగించుకున్నారు. మొత్తం 7 మండలాలు ఉండగా అత్యధికంగా చౌటుప్పల్ లో 85.72 శాతం నమోదు కాగా, అత్యల్పంగా మర్రిగూడ 81.43 శాతం ఓటింగ్ నమోదైంది. నారాయణపురంలో 85.28, మునుగోడులో 84.71, చండూరులో 81.97, నాంపల్లిలో 81.46 శాతం ఓటింగ్ నమోదైంది. చండూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 207, 210 పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఓపికతో వరుసలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఇరుకు గదులతో ఇక్కట్లు

చండూరులోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో 207, 210 బూతులను ఏర్పాటు చేశారు. ఈ రెండు బూతులు కలిపి 2,800 మంది ఓటర్లు ఉన్నారు. ఒకే ద్వారం గుండా లోపలికి వెళ్లాల్సి రావడం అందులోనూ ఇరుకు గదులు ఉండడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు బారులు తీరడంతో పోలీసులు సైతం అదుపు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఇక్కడి నుంచి ఒక బూతును వేరొక చోట ఏర్పాటు చేయాలని ఓటర్లు కోరుతున్నారు.

### నకిరేకల్‌లో 77.08 శాతం పోలింగ్

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి, నార్కట్‌పల్లి, రామన్నపేట, చిట్యాల మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 311 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. ఆయా మండలాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో జోనల్ అధికారులు ఎప్పటికప్పుడు ఓటింగ్ సరళిని పరిశీలించారు. నియోజకవర్గంలో మొత్తం 2,53,785మంది ఓటర్లగా 1,95,620 ఓట్లు పోలయ్యాయి. కాగా నియోజకవర్గంలో 77.08 శాతం ఓట్లు పోలైనట్లు అడిషన్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ పూర్ణచంద్ర తెలిపారు.


దేవరకొండ రూరల్ : శేరిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ దంపతులు


దేవరకొండ రూరల్ : ముదిగొండ, నందికొండ: హిల్ కాలనీలో ఓటేసిన ఎమ్మెల్యేలు బాలూనాయక్, జయవీర్‌రెడ్డి


నకిరేకల్ : జడ్పీ ఉన్నత పాఠశాలలో సిరా గుర్తును చూపిస్తున్న శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్


నల్లగొండ పట్టణంలోని కాకతీయ కళాశాలలో ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మాజీ మున్సిపల్‌చైర్మన్ మందడి సైదిరెడ్డి


నార్కట్‌పల్లి : బ్రాహ్మణవెల్లెంలలో ఓటుహక్కు వినియోగించున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


నకిరేకల్ : పాలెంలో ఓటు వేసి సిరా గుర్తును చూపిస్తున్న దూదిమెట్ల బాలరాజు యాదవ్ దంపతులు


మిర్యాలగూడ : ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కుటుంబ సభ్యులు


నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో ఓటుహక్కు వినియోగించున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి


మునుగోడు : చీకటి మామిడిలో సిరా చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


నల్లగొండలోని బోయవాడలో ఓటేసేందుకు వచ్చిన ట్రాన్స్‌జెండర్స్


వేములపల్లి : అమనగల్లులో ఓటు వేసిన యువతులు, మహిళలు


నల్లగొండ మండలం రాములబండలో..


చిట్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు దంపతులు


త్రిపురారం: సత్యంపాడులో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్


చిట్యాల : ఉరుమడ్లలో ఓటేసిన మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డి , నార్మాక్స్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి


తిప్పర్తి: మర్రిగూడలో ఓటేసిన జడ్పీటీసీ పాశం రాంరెడ్డి


నార్కట్‌పల్లి : యెడవెల్లిలో ఓటుహక్కు వినియోగించున్న కాంగ్రెస్ నాయకుడు చల్లా తేజ


నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ నేత సింగం రామ్మోహన్ దంపతులు


పెద్దవూర: బసిరెడ్డి పల్లెలో తల్లితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోనె విష్ణువర్ధన్‌రెడ్డి


గుర్రంపోడ్‌లో ఆదర్శ పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ రాములు నాయక్, ఎస్‌ఐ శివప్రసాద్


మాల్ : గొల్లపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణా వెంకట్‌రెడ్డి


కనగల్ మండలం చర్లగౌరారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ కరీం పాషా


చండూరు వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


నల్లగొండ ఎంవీఆర్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

## కంచర్ల గెలుపునకు బీఆర్‌ఎస్ శ్రేణుల సమష్టి కృషి అనిర్వచనీయం

- మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్ ,భాస్కర్‌రావు

నల్లగొండ/ మిర్యాలగూడ, మే 13 : బీఆర్‌ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బీఆర్‌ఎస్ శ్రేణుల సమష్టి కృషి అనిర్వచనీయమని మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. కంచర్ల కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ప్రచారం ముగిసేంతవరకు పార్టీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారని పేర్కొన్నారు. కేసీఆర్ చేపట్టిన రోడ్‌షో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నింపిందన్నారు. ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా కొండంత అండగా నిలుస్తుందని వివరించారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఓటర్లకు, రెండు నెలలకు పైగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎంల రిసెప్షన్ సెంటర్‌లో ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మే 13 : లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచే అనిశెట్టి దుప్పలపల్లి గోదాములోని ఈవీఎంల రిసెప్షన్ సెంటర్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. అనిశెట్టి దుప్పలపల్లిలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సోమవారం ఆమె తనిఖీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల ఆవరణ మొత్తం లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోలీస్ సెక్యూరిటీకి అవసరమైన వసతి, షామియానాలు ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చినా ఇబ్బంది కాకుండా అవసరమైనన్ని టార్పాలిన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీఎంలను స్వీకరించే సందర్భంలో సిబ్బందికి, సెక్టోరల్ అధికారులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు.

నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి భద్రపరిచే ఈవీఎంల స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల పరిశీలకుల వసతిని పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భూమన్న ఉన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

- జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్లగొండ, మే 13 : నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించున్నారని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్‌లో సోమవారం పోలింగ్ నిర్వహణను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే అనిశెట్టి దుప్పలపల్లి గోదాములో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాలను సందర్శించారు. ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
I, SALMA BEGUM D/o. MOHAMMAD SHUJA UDDIN (OLD NAME) IS HERE BY DECLARE THAT CHANGE MY NAME AS MOHAMMAD SALMA BEGUM W/O.MOHAMMAD SALEEM SHAREEF (NEW NAME) R/O.H.NO.4-89/6/2/4/A, BHAVANI NAGAR, KODAD MDL: KODAD, DIST: SURYAPET, TS.

**RECRUITMENT**
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638